1977

సాగర చిత్ర

స్నేహం

ఆర్వోకలర్

సృష్టిలో తీయనిది స్నేహమేనోయీ!



దర్శకుడు బాపు
నిర్మాత C.H సీతారామరాజు
మాటలు ఎమ్వీయల్
కెమెరా ఇషాన్ ఆర్యా
సంగీతం K.V. మహదేవన్

తా రా గ ణం :

సాయికుమార్, రాజాకృష్ణ, శంకర్, రావు గోపాలరావు,
అల్లురామలింగయ్య, ముక్కామల, సాక్షిరంగారావు,
రామన్నపంతులు, అప్పారావు, శ్రీపాద పట్టాభి,
మాష్టరు సూరిబాబు, అశోక్‌కుమార్, శాయి,
విశ్వేశ్వరరావు శ్రీపాదజిత్‌మోహన్‌మిత్ర,
రాజేంద్రప్రసాద్, ఎస్.వి.సుబ్బారావు,
బెన్ని ప్రభాకర్, సోమేశ్వరరావు,
చిరంజీవిరాజు, వెంకటరమణ,
బొబ్బ నాగేశ్వరరావు,
రామనాధం

హలం, మాధవి, బేబీ వరలక్ష్మి, ఝాన్సి, వసుంధర,
సి.హెచ్.లలిత, కె. సావిత్రి, సుమంగళి మొ॥వారు

— పంపిణీదారులు —

ఆంధ్ర, సీడెడ్ } విజయా పిక్చర్స్

నైజాం : విజయాసురేష్ పిక్చర్స్

-: క థా సం గ్ర హం :-

కృష్ణది కుంటికాలు ఒంటరిబతుకు

శీను-అక్క-సరస్వతి కోసం వెయ్యి కళ్ళతో వెతికే గుడ్డివాడు ఇద్దరూ స్నేహితులయ్యారు. ఒకరికొకరం బాగా దొరికాం అనుకున్నారు.

అబ్బులు :- గాలి నీరు కూడా అమ్మి కమీషన్ పట్టేస్తాడు. ఆవులు ఎదయితే ఆబోతు ఎంకన్నకు అద్దె కిస్తాడు. ఆబోతులాంటి అసిస్టెంట్లు నలుగురున్నారు. అబ్బులు గారి సత్రంలో శీను కృష్ణ మకాం

మువ్వల్లాగా గలగల నవ్వే శాంతి-శీను కృష్ణలకి మరోనేస్తం. శాంతి జబ్బుపిల్ల. వాళ్ళన్నయ్య సారధికి చెల్లెలంటే వెర్రిప్రేమ. శాంతికి మందూ మాకూ ఇవ్వడానికి నర్సు సరస్వతిని కుదిర్చాడు.

కృష్ణకి కాలేజీలో చేరాలనుంది. డబ్బులేదు. శీను కృష్ణ చేతనైన పనులు చెసి పావలా అర్ధ పోగేశారు.

కాలేజీలో చేరడానికిప్రిన్సిపాల్ సవాలక్ష అభ్యంతరాలు చెప్పినా శర్మమేష్టారు కృష్ణశ్రద్ధకు ముచ్చటపడి గార్డియన్‌గా సంతకం పెట్టి చేర్పించారు.

అబ్బులుగారు సదూకునే షూడెంటు కుర్రాళ్ళు కదా అని శీనుకి కృష్ణకి ఓ గది అద్దెకి కుదిర్చాడు.

ఆ గది ఓనరు చిట్టెమ్మ. మాటదురుసు. మనసు వెన్న ఇద్దర్ని ప్రేమతో ఆదుకొంది.

మురికి పేట వాతావరణంలో చదువు సాగదని కృష్ణని తనతో వచ్చెయ్యమన్నాడు శర్మ మేష్టారు. శీనుని వదలి వెళ్ళలేకపోయాడు కృష్ణ. శీను కృష్ణ చదువుకోడానికి లాంతరు కొనిపెట్టాడు.

శీను ఎన్నాళ్ళుగానో ఎదురుచూస్తున్న అక్క కనబడింది. చూసి కూడా పలకరించకపోయేసరికి శీను బాధ పడ్డాడు.

దొంగతనం నేరంమీద కృష్ణని పోలీసులు స్టేషన్‌కి తీసికెళ్ళారు. మళ్ళీ శీను దగ్గరికి వెళ్ళనని మాటతీసుకుని విడిపించి తనతో తీసికెళ్ళారు శర్మగారు.

అక్క కనపడి మాటాడక కృష్ణ పిలిచినా పలక్క- శీను ఒంటరివాడయ్యాడు.

శీను కృష్ణ మళ్ళీ కలుస్తారా?

ఈ స్నేహాల తీయని కథే సాగరచిత్ర తీసిన స్నేహం.

* పాటలు *

రచన : పాట-1 పాడినవారు :

ఆరుద్ర పి. బి. శ్రీనివాస్

సోలో : ఎగరేసిన గాలిపటాలు - దొంగాట దాగుడు మూతలు
గట్టుమీద పిచ్చుక గూళ్లు - కాలువలో కాగితం పడవలు
గోళీలు గోటీ బిళ్ళ - ఓడిపోతే పెట్టిన దిల్లా
చిన్ననాటి ఆనవాళ్ళు - స్నేహంలో మైలురాళ్లు

సోలో : పడగొట్టిన మామిడికాయ - పొట్లంలో ఉప్పూ కారం
తీర్థంలో కొన్న బూరా

కోరస్ : కాయ్ రాజా కాయ్

సోలో : కాయ్ రాజా కాయ్

సోలో : దసరాలో పువ్వుల బాణం - దీపావళి బాణా సంచా
చిన్నప్పటి ఆనందాలు - చిగురించిన మందారాలు

సోలో : నులివెచ్చని భోగిమంటా - మోగించిన గుడిలో గంటా
వడపప్పూ పానకాలు - పంచుకున్న కొబ్బరిముక్కా
గోడమీద రాసిన రాతలు - జీడితో వేసిన బొమ్మలు
చెరిగిపోని జ్ఞాపకాలు - చిత్తస్వాతి వానజల్లు

రచన : పాట-2 పాడినవారు :

ఆరుద్ర ఎస్.పి. బాలసుబ్రమణ్యం

శీను : నవ్వు వచ్చిందంటే కిలకిల
ఏడు పొచ్చిందంటే వలవల
గోదారి పాడింది గలగల
దానిమీద సీరెండ మిల మిల మిల ॥నవ్వు॥

నదినిండా నీళ్ళు ఉన్నా మనకెంత ప్రాప్తమన్నా
కడవైతే కడివెడు నీళ్ళే గరిటైతే గరిటెడు నీళ్ళే
ఎవరెంత చేసుకొంటే అంతేకదా దక్కేది—

ధర తక్కువ బంగారానికి ధాటి ఎక్కువ
పదమంత్రపు అధికారానికి గోటుకెక్కువ
కొత్తమతం పుచ్చుకుంటే గుర్తులెక్కువ
చేతకానమ్మకే చేష్ట లెక్కువ
చెల్లని రూపాయికే గీత లెక్కువ ॥నవ్వు॥

తమసొమ్ము సోమవారం ఒంటిపొద్దులుంటారు
మందిసొమ్ము మంగళవారం ముప్పొద్దుల తింటారు
పరులకింత పెట్టినదే పరలోకం పెట్టుబడి
నవ్వు వచ్చిందంటే కిలకిల
ఏడు పొచ్చిందంటే వలవల
గోదావరి పాడింది గలగల
కథలెన్నో చెప్పింది ఇలా ఇలా ॥నవ్వు॥

రచన : పాట-3 పాడినవారు :
డా॥ సి. నారాయణరెడ్డి ఎస్.పి.బాలసుబ్రమణ్యం

శీను : పల్లె మేలుకుంది-రేపల్లె మేలుకుంది
వెలుగు మేలుకుంది-మీగడ పెరుగు మేలుకుంది
మేలుకోవయ్యా - ఓ నల్లనయ్యా
మేలుకొనీ మా వెన్న మీగడల నేలుకోవయ్యా—

ముంగిళ్ళలో ముగ్గులు పెడుతున్నారు - చిట్టితల్లులు
కడవలు పట్టుకొని యమునకు వెడుతున్నారు - కన్నతల్లులు
ఆలమందలో ఉన్నారు అన్నలు
చేలగట్టున పోతున్నారు అయ్యలు
నట్టింట్లో ఎవరూ లేరు -

ఉట్టిమీది వెన్న తప్ప - ష
పిల్లి అడుగులు వేస్తూ రావయ్యా
వెన్నముద్దలు కాజేసి పోవయ్యా—
మువ్వల్లాగా గలగల నవ్వే ముద్దులపాప వచ్చింది
చిగురుల్లాంటి చేతులతో వెలుగుపూలు తెచ్చింది
ఏ వరాలు కోరుకుందో ఎందుకు నిను చేరుకుందో
అంతా తెలిసిన ఓ స్వామి - ఇంకా నిదురించే వేమి ?
చల్లగ దీవింప లేవయ్యా - నూరేళ్ళు వ
ర్థిల్లగ దీవింప రావయ్యా—

రచన : పాట-4 పాడినవారు :
ఆరుద్ర ఎస్.పి.బాలసుబ్రమణ్యం

శీను : పోనీరా పోనీరా పోనీరా
పోతే పోనీరా
పోయింది పొల్లు
మిగిలిందే చాలు

ఎంత మబ్బు మూసినా
ఎంత గాలి వీచినా
నీలి నీలి ఆకాశం
అల్లాగే వుంటుంది

ఎంత ఏడు పొచ్చినా
ఎంత గుండె నొచ్చినా
నీ లోపల ఉద్దేశ్యం
ఒకలాగే వుండాలి—

కష్టాలె కలకాలం కాపురముంటాయి
సౌఖ్యాలు చుట్టాలై వస్తూ పోతుంటాయి
వెళ్లాలి బహదూరం మోయాలి పెనుభారం
ఏమైనా కానీరా మనయాత్ర మానం

రచన : ఆరుద్ర | పాట-5 | పాడినవారు : పి. సుశీల

సరస్వతి : పువ్వు పువ్వు ఏమి పువ్వు
మల్లెపువ్వు | ఏమి మల్లి
కొండమల్లి ఏమి కొండ
బంగారు కొండ - మా పాప బంగారు కొండ-

పేదరాశి పెద్దమ్మ కుంకమెండబోస్తే
సాయంత్రం ఆకాశం ఎర్ర ఎర్రనా
బుంగమూతి పెట్టుకున్న పాప కళ్ళల్లో
రంగు రంగుల పూలుంటాయి పేరు పేరున

గులాబి పూచింది కొమ్మలేకనే
చేమంతి పూచింది చిగురువేయకే
మొగలిపువ్వు పూచింది మొగ్గ లేకనే
పాపాయి అలిగింది - ఊసుపోకనే

వచనం : కొండమీదనించి-కిందికి మొగ్గేయగలవా ?

శాంతి : ఊఁహూఁ-

సరస్వతి : పిల్లి మొగ్గ వేయలేవు -
మల్లి మొగ్గ వేయగలవు -
తామర కమలం కలువ పువ్వులు
కలువపూలు కిందనా సంపెంగి పువ్వులు
సంపెంగి పువ్వు కింద దొండపళ్ళు
దొండపళ్ళు తెరుచుకొంటె మల్లె మొగ్గలు
ఏమిటో చెప్పుకో - ॥తామర॥

రచన : పాట-6 పాడినవారు :

డా॥ సి. నారాయణరెడ్డి ఎస్.పి బాలసుబ్రమణ్యం

శిను : నీవుంటే వేరే కనులెందుకూ
నీకంటే వేరే బ్రతుకెందుకూ
నీ బాటలోని అడుగులు నావే
నా పాటలోని మాటలు నీవే ॥నీవుంటే॥

నా ముందుగ నువ్వుంటె తొలిపొద్దు
నువ్వు చెంతగ లేకుంటె చీకటి
నీ చేయి తాకితే తీయని వెన్నెల
అలికిడి వింటెనే తొలకరి జల్లు
నిన్న రేతిరి ఓ కల వచ్చింది - ఆ
కలలో ఒక దేవత దిగివచ్చింది
చందమామ కావాలా ఇంద్ర ధనువు కావాలా
అమ్మ నవ్వు చూడాలా అక్క ఎదురు రావాలా
అంటూ అడిగింది - దేవత అడిగింది -

వచనం: అప్పుడు నేనేమన్నానో తెలుసా?
వేరే కను లెందుకని?
నీకంటే వేరే బ్రతుకెందుకని?

రచన : పాట-7 పాడినవారు :

ఆరుద్ర ఎస్.పి.బాలసుబ్రమణ్యం

శిను : సరె సరె ఓరన్నా - సరె సరె
పిలిచి పిలిచి యింక వేధించనులె - గుండె
కలచి కలచి నిన్ను బాధించనులె
వెర్రిగాలి వీచినపుడు - వెదురైనా పాడుతుంది
వల్లమబ్బు పట్టినపుడు - నెమిలైనా ఆడుతుంది
నీ నేస్తం నీ కోసం - గావుకేక వేస్తే
పలకనైన పలకవు - రాయిలా
ఉలకనైన ఉలకవు - ॥సరె సరె॥

రి అనుక్షణం నీ పేరే - తలుచుకొంటాను
అ మనసులోన నీ ఊసే - మలచుకొంటాను
నీవే దిగివస్తావని - నిలిచి వుంటాను
నీవు బాగుండాలని - వేయి దేవుళ్ళను
కొలుచు కుంటాను - ॥సరే సరే॥

రచన : పాట-8 పాడినవారు :
డా॥ సి. నారాయణరెడ్డి ఎస్.పి.బాలసుబ్రమణ్యం

శీను : నీవుంటె వేరే కనులెందుకు
నీ కంటె వేరే బ్రతుకెందుకు ?
నీ బాటలోని అడుగులు నావే
నా పాటలోని మాటలు నీవే-

చూపులేని కన్నుందిగాని
కన్నులేని చూపుందా ?
కొమ్మలేని చెట్టుందిగాని
చెట్టులేక కొమ్మ వుందా ?
నేను లేని నీవున్నావుగాని
నీవు లేక నేనుంటానా ?


కొండంత చీకట్లో గోరంత దీపమా
గోరంత దీపానికి కొండంత స్నేహమా
ఉత్తుత్తి పెదురుకే ఊపి రెన దీపమా
ఊపిరైన గీతానికి చూపులాంటి ప్రాణమా

ఎందుకని బ్రతికింది యీ గుడ్డి దీపం
ఎవరికని పలికింది యీ పిచ్చిగీతం
ఎందుకనీ - ఎవరికనీ
నీ కోసం - నీ కోసం ॥నీ వుంటె॥

టెక్నీషియన్స్

పాటలు	:	డా॥ సి నారాయణరెడ్డి, ఆరుద్ర
సహకార దర్శకత్వం	:	కె.ఎ. లక్ష్మీనారాయణ
నేపథ్యగానం	:	యస్ పి. బాలసుబ్రమణ్యం, పి బి శ్రీనివాస్, పి. సుశీల
నృత్యం	:	శేషు
కళ	:	భాస్కరరాజు
నిర్మాణ నిర్వహణం	:	జి. పృధ్వీరాజు
ప్రొడక్షన్ మేనేజర్సు	:	ఆర్ సీతారామరాజు, సి హెచ్ లక్ష్మీపతిరాజు, జి. ఎ. సీతారామరాజు
పాటల రికార్డింగ్	:	ఏ. ఆర్. స్వామినాధన్, (విజయా గార్డెన్స్) పి. వి. కోటేశ్వరరావు (జెమిని) జె.కె.మాణిక్యం (ఏ.వి.యం)
కలర్ ప్రాసెసింగ్ & ప్రింటింగ్	:	ప్రసాద్ ఫిలిం లాబొరెటరీస్, మద్రాసు
అవుట్‌డోరు యూనిట్	:	శ్రీ శారదా ఎంటర్ ప్రైసెస్, మద్రాసు
మేకప్	:	సత్యం
దుస్తులు	:	సుబ్బారావు
స్టిల్స్	:	త్రీస్టార్స్
ఆపరేటివ్ కెమెరామన్	:	రంగనాధన్
ప్రెస్‌పబ్లిసిటి	:	విజయా పబ్లిసిటీస్
ప్రెస్‌రిలేషన్స్	:	శ్రీకృష్ణ
పబ్లిసిటి డిజైన్స్	:	నరసింహారావు (నంది ఆర్ట్సు)

శ్రీ గాయత్రీ ప్రెస్, విజయవాడ-11.


సాగర చిత్ర
స్నేహం
ఆర్వో కలర్
దర్శకుడు బాపు
నిర్మాత C.H సీతారామరాజు
మాటలు ఎమ్వీయల్
కెమెరా ఇషాన్ ఆర్య
సంగీతం K.V. మహదేవన్
కూర్పు మందపాటి రామచంద్రయ్య
సృష్టిలో తీయనిది స్నేహమేనోయీ!
Nandi